# గుడుంబా తయారీ అడ్డుకుందాం

ప్రజాపక్షం / జగిత్యాల ప్రతినిధి : జిల్లాలో గుడుంబా తయారీదారులను, అమ్మకం దారులను ఉపేక్షించేది లేదని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని గుడుంబా, సారా రహిత రాష్ట్రంగా మార్చాలని ప్రభుత్వ ఆదేశాలతో జగిత్యాల నూతన ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్, ఎక్సైజ్ అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, జగిత్యాల డిఎస్పి రఘు చందర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో జిల్లాలోని గుడుంబా తయారీ దారులను, అమ్మకం దారులను, సర ఫరాదారులను ఉపేక్షించేది లేదని ఎవరైనా నేరం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు నాటు సారాయి లేకుండా చేయాలని సారా తయారీదారులకు, సారా తయారీకి ఉపయోగించే బెల్లం, పట్టిక అమ్మే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ చట్టం కింద అరెస్టు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సర్వేశ్వరరావు, ధర్మపురి ఇన్స్పెక్టర్ మహేందర్ సింగ్, డిటిఎఫ్ ఇన్స్పెక్టర్ రాజ మౌళి, జగిత్యాల పోలీస్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, జగి త్యాల రూరల్ ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, మల్యాల సిఐ రవి, ధర్మపురి సిఐ రామ నరసింహారెడ్డి, పోలీస్, ఎక్సైజ్ ఎస్సైలు పాల్గొన్నారు.


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి




# ఉత్తమ ఫలితాల కోసం కృషి

## విద్యార్థుల సంఖ్యను 125 నుండి 150కి పెంచండి



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలం బసంత్ నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ 4వ, 5వ తరగతి విద్యార్థులను లెక్కలకు సంబంధించి కొన్ని ప్రశ్నలు వేయగా, పిల్లలు సరైన సమాధానాలు చెప్పడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉపాధ్యా యుల సం ఖ్య, విద్యార్థుల సంఖ్య వివరాలను కలెక్టర్ అడిగి తె లుసుకున్నారు. ప దోన్నతులకారణం గా పాఠశా లలో ఖాళీ అయిన రెండు ఎస్.జి.టీ టీచర్లు బదిలీలో భర్తీ అవుతారని ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ కు వివరించారు. ప్రతి ఉపాధ్యాయునికి టైం ్ం అందించి పిల్లలకు తరగ తులు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 125 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలుసుకున్న కలెక్టర్, విద్యార్థుల సంఖ్య 150 పెరిగేలా చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచిం చారు. పాలకుర్తి మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితా లలో మొదటి స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిలి చిందని, దీనికి సంబంధించి రూపొందించిన కరపత్రాన్ని కలెక్టర్ పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలోని పదవ తరగతి విద్యార్థులపై సైతం ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడంతో పాటు 9 జీపీఏ కంటే ఎక్కువ గ్రేడ్ వచ్చే విధంగా కృషి చేయాలని, మన పాఠశాలల నుంచి కనీసం ముగ్గురు విద్యార్థులకు ఐఐటి సీటు లభించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశా లలో జరుగుతున్న హెల్త్ చెకప్ ను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకు న్నారు.

# ఐఎస్ఐ ప్రమాణాలు తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాపక్షం/మంచిర్యాల:ప్రతినిత్యం మార్కెట్‌లో లభించే అన్ని రకాల ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలు తెలు సుకునేందుకు బిఐఎస్ కేర్ యాప్ వినియోగదారులకు సాధికారత సాధనంగా ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, బిఐఎస్ శాస్త్రవేత్త సుజాత, ఎస్‌పిఓ అభిసాయి ఇట్ట లతో కలిసి నిత్య జీవితంలో వినియో గించే వస్తువులకు అందుబాటులో ఉన్న భారతీయ ప్రమా ణాలు, నాణ్యతా పరీక్షలపై బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ అధికారులు జిల్లాస్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ మాట్లాడుతూ మార్కెట్‌లో మనం వినియోగించే అన్ని రకాల ఉత్పత్తులకు హాల్ మార్క్, ఐఎస్ఐ మార్క్ ప్రమా ణాలతో హెచ్‌యుఐడి సంఖ్యను కేటాయించడం జరుగు తుందని, మార్కెట్ లోని ఉత్పత్తులకు బిఐఎస్ అనుమ తులు జారీ చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్య తగా భారతీయ ప్రమాణాలు నిర్ధారించే ఐఎస్ఐ ముద్ర ఉన్న వస్తువులు మాత్రమే కొనాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు మార్కెట్ లోని ఉత్పత్తులు, బిఐఎస్ ప్రమాణాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఉత్ప త్తుల నాణ్యత ప్రాముఖ్యత గురించి తెలిసి ఉండాలని, ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను తెలుసుకునేందుకు కేర్ యాప్ ఉపయోగపడుతుందని, ప్లే స్టోర్ ద్వారా యాప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ యాప్ ద్వారా ఐఎ స్ఐ మార్క్ ఉన్న ఉత్పత్తి యొక్క ప్రామాణికత, లైసెన్స్ గడువు, లైసెన్స్ దారుని వివరాలు తెలుసుకోవచ్చని, హెచ్ యుఐడి హాల్ మార్క్ గల ఆభరణాల ప్రామాణికత తెలు స్తుందని తెలిపారు. ఉత్పత్తి నాణ్యత లోపం, ఐఎస్ఐ చిహ్నం దుర్వినియోగంపై అప్ ద్వారా ఫిర్యాదు చేయవ చ్చని తెలిపారు. వస్తువుల నాణ్యత, బంగారు ఆభరణాల శుద్ధత పరీక్షించుకోవడంతో పాటు టెండర్లు, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల్లో భారతీయ ప్రమాణాలు పాటిం చాల్సిన విషయాలపై అవగాహన కల్పించారు. భారత ప్రభుత్వం తప్పనిసరి చేసిన నియమాలు పాటించకుండా వస్తువులు అమ్మే వారు, హాల్ మార్కు లేని బంగారు అభ రణాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. బిఐఎస్ కేర్ యాప్ డౌన్లోడ్ చేసుకుని వస్తువుల నాణ్యత, బంగారం హాల్మార్కు శుద్ధతను పరీ క్షించుకున్న తర్వాతే కొనుగోలు చేయాలని సూచించారు. ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు కుట్ర

ప్రజాపక్షం/మందమర్రి : కేంద్రంలో మూడవ సారి అధి కారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం తెలంగాణలోని సింగ రేణి సంస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని మందమర్రి పట్టణ ఏఐటియుసి నాయకులు సలేంద్ర సత్య నారాయణ, భీమనాధుని సుదర్శన్ ఆరోపించారు. శుక్ర వారం బొగ్గు గనుల వేలం పాటను వ్యతిరేకిస్తూ మంద మర్రి ఏరియాలోని అన్ని బొగ్గు గనుల వద్ద నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ నుండి ఎంపి గా ఎన్నికై కేంద్రంలో బొగ్గు గనుల శాఖ మంత్రి అయి ఉండి కూడా సింగరేణికి దక్కాల్సిన బొగ్గు బ్లాకు లను దక్కకుండా చేయడం అన్యాయమని, బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన తీరును మార్చుకో వాలని హెచ్చరించారు. అనంతరం అన్ని గనుల, డిపార్ట్ మెంట్‌ల వద్ద గేట్ మీటింగ్‌లు నిర్వహించి సంబంధిత అధి కారులకు వినతి పత్రాలు అందజేశారు. ఎంఎం, అండ్ డిఐ చట్టాలను అనుకూలంగా చేసుకుని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు టెండర్ రూపంలో ధారా దత్తం చేస్తూ నిరుద్యోగాన్ని పెంచుతున్నారని మండిప డ్డారు. తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటా యించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఏఐటియుసి నాయకులు పెద్దపల్లి బానయ్య, తోట వెంకట స్వామి, రాజేష్ యాదవ్, కన్నం వేణు పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం




ప్రజాపక్షం/నిర్మల్ : సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.శుక్రవారం ఉదయం పట్ట ణంలోని దివ్య గార్డెన్స్‌లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడు కల్లో కలెక్టర్ పాల్గొని యోగాసనాలు వేశారు.అనంతరం కలెక్టర్ మాట్లా డుతూ,ప్రజలంతా నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా యోగాను అనుసరిస్తున్నారని,యోగా వలన మానసిక ప్రశాంతత తోపాటు ఎన్నో వ్యాధులు నయం చేసుకోవచ్చు నని తెలిపారు.ప్రతీ ఒక్కరు రోజు ఉదయం యోగా చేయాలని పిలుపుని చ్చారు.ఈ సందర్భంగా యోగ దినో త్సవ కార్యక్రమ నిర్వాహకులను కలె క్టర్అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఈవో రవీందర్ రెడ్డి,డీడబ్ల్యూవో నాగ మని,డీఎంహెచ్‌వో ధనరాజ్,మున్సిపల్ కమీషనర్ రాజు,అధికారులు ,విద్యా ర్థులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/బోథ్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బోథ్ గురుకుల పాఠశాలలో యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ స్వర్ణలత మాట్లాడుతూ యోగా విశిష్టత గురించి విద్యార్థులకు తెలియజేశారు.

## కలెక్టర్‌ను కలిసిన దేవస్థానం ఇఒ



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బి. సత్యప్రసాద్‌ను ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామివారి శేషవస్త్రంతో కలెక్టర్‌ను సన్మానించి ప్రసాదం అందజేశారు. ప్రాచీన పుణ్యక్షేత్రమైన ధర్మపురి క్షేత్ర విశేషాలను వివరించి స్వామివారి దర్శనానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. వెంట ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ ఉన్నారు.

## భక్తురాలికి సెల్‌ఫోన్ అప్పగింత

**ప్రజాపక్షం/ధర్మపురి :** దైవదర్శనం కోసం వచ్చిన ఓ భక్తురాలి సెల్‌ఫోన్ పోవడంతో దేవస్థానం సిబ్బంది వెతికి అప్పగించారు. హైదరాబాద్‌కు చెందిన గంజికుంట్ల లక్ష్మి అనే భక్తురాలు శుక్రవారం లక్ష్మి నృసింహుడిని దర్శించుకోవడం కోసం వచ్చారు. దేవస్థానం ఆవరణలో 20వేల విలువ గల సెల్‌ఫోన్ పోగోట్టుకోగా అది దేవస్థానం సిబ్బందికి దొరకగా, వెంటనే సెల్‌ఫోన్‌ను ఈవో శ్రీనివాస్‌కు అందజేశారు. అనంతరం భక్తురాలికి ఈవో చేతుల మీదుగా అందజేశారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను అప్పగించడంతో సిబ్బందిని అభినందించారు.

## ఘనంగా జువ్వాడి పుట్టిన రోజు వేడుకలు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరపడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు జన్మదిన వేడుకలు మండల పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ అధ్యక్షులు దూదిగం గంగాధర్, బీసీ సెల్ అధ్యక్షులు బుస రాజేశ్వర్, తిమ్మాపూర్ సింగిల్ విండో చైర్మన్ బాస శ్రావణ్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు కాస సంజీవ్, షోషల్ మీడియా కో కన్వీనర్ కట్ట మనోజ్ యాదవ్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, అశోక్, తిరుపతిరెడ్డి, బండి రాజేష్, రెబ్బటి రాజశేఖర్, రాజేషుని రవి, మాహిపాల్, మోహన్‌రెడ్డి, సాయన్న, రమేష్ లు పాల్గొన్నారు.

# సింగరేణికే బొగ్గుబ్లాకులను కేటాయించాలి



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** సింగరేణి సంస్థ భవిష్యత్తు కోసం నూతన గనుల సాధన కోసం కృషి చేయాలని, బొగ్గు బ్లాకుల వేలం పాటను రద్దు చేస్తూ సింగరేణికే కేటాయించాలని టిబిజికెఎస్ నాయకులు మిట్టపల్లి రాజేందర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోదీ ప్రభుత్వం నశించాలని అన్నారు. ప్రభుత్వాలు ప్రత్యక్షంగా వేలంపాటలో పాల్గొనడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఆర్‌కె 7 గనిపైన మిత్రపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బొగ్గు బ్లాకులను వేలం వేయకుండా అడ్డుకున్నారని గుర్తు చేశారు. కానీ ఇప్పటి ప్రభుత్వం ప్రత్యక్షంగా వేలం పాటను ప్రోత్సహించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిరుదు శ్రీనివాస్, కొవ్వూరి ప్రతాప్, సప్ప రాజు, వంశీకృష్ణ, దాగం సునీల్, రేగుల శ్రావణ్, కొప్పుల రవీందర్ పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. లక్ష్మి నరసింహం సూచించారు. కుమురం భీం జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ ఆదేశాల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'మాదక ద్రవ్యాల వినియోగం యువతపై ప్రభావం' అనే అంశానికి సంబంధించి అవగాహన కార్యక్రమంతో పాటు విద్యార్థులకు వ్యాస రచన పోటీ నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. అధ్యాపకులు డి. జనార్థన్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్. వెంకటేశ్వర్లు, దేవెందర్, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు.

## నీట్ అవకతవకలపై మోదీ స్పందించకపోవడం విచారకరం

**ప్రజాపక్షం/కోరుట్ల :** నీట్ పరీక్ష పేపర్ లీకేజి, అవకతవకల వ్యవహారంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించపోవడం విచారకరమని, తక్షణమే సుప్రీం కోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. కోరుట్లలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.

మెడికల్ అడ్మిషన్ల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది విద్యార్థులు నీట్ పరీక్ష పేపర్ లీకేజి కారణంగా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోరిక మేరకు నీట్ పరీక్షలు రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇట్టి వ్యవహారంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తక్షణమే స్పందించి, సుప్రీం కోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 10 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు స్థానిక విరుపక్షి గార్డెన్‌లో, అన్నీ పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అదికారులు, సిబ్బంది. ఈ సందర్బంగా డిఎస్పీ మాట్లాడుతూ యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ణిస్తూ, మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చని, ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. యోగా వల్ల మన దేశానికి ప్రపంచంలో ఒక మంచి స్థానం వచ్చిందని, ఇది ప్రతీ భారతీయుడు గర్వపడే అంశం అని, యోగ వల్ల జరిగే లాభాలు గురించి వివరించారు. పోలీసు శాఖ అనేది చురుకుదనానికి, శారీరక పటుత్వానికి పెట్టింది పేరు అని అన్నారు. యోగ వల్ల అనారోగ్య సమస్యల నుండి దూరంగా ఉండవచ్చని, పోలీసులు ఆరోగ్యము, చురుకుదనంగా ఉండటమే కాకుండా మానసికంగా కూడా ఒత్తిడి ని జయించి ఆరోగ్యంగా ఉండవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, రంగా రెడ్డి, డిసిఆర్‌బి, ఎస్‌బి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, నాగేశ్వర రావు, లక్ష్మీ నారాయణ, సి.ఐ లు వేణుగోపాల్, రామ్ నరసింహా రెడ్డి,రవి, ఆర్‌ఐ లు జనీమియ, రామకృష్ణ, వేణు, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రైతు సంఘాల కరపత్రాల పంపిణీ



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన ఏర్పాటు చేయనున్న సర్వసభ్య సమావేశం కరపత్రాలను శుక్రవారం సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ విలాస్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న సిపిఐ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్చిమ పద్మ హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.కనుక ఈ సమావేశానికి నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతుల తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ప్రధాన ఉపాధ్యక్షుడు యల్ ఆర్ ఉపాలి సారంగాపూర్ మండల రైతు సంఘం అధ్యక్షుడు కుమ్మరి నర్సయ్య ఉపాధ్యక్షుడు పరికిపండ్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టిఫిన్ ఏర్పాటు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** పొద్దున పిల్లలకు అల్పాహారం పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పథకంలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టిఫిన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాఆ ఎంపిటిసి వివేకా మహేష్, గ్రామ కార్యదర్శి దివాకర్, ఏఎన్‌ఎం సుప్రియ, హెడ్ మాస్టర్ కమలాకర్ పిల్లలతో కలిసి టిఫిన్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్న ప్రయివేట్ పాఠశాలలను అరికట్టాలి

**ప్రజాపక్షం/కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్లలో ప్రయివేట్ పాఠశాలలో బుక్స్‌ను తమ పాఠశాలలోనే కొనాలంటూ తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్న ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాన్ని అరికట్టాలని కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్య అనేది పెద్ద వ్యాపారమైందని, పాఠశాలలో దొరకని పుస్తకాలను బుక్‌సెల్లర్స్‌లతో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యం కుమ్మక్కై కమిషన్ పరంగా దండుకుంటూ పుస్తకాలు కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఇటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలోని పాఠశాలలు అనుమతి లేకుండా నడిపిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలను సందర్శించాలని జగిత్యాల డిఈవో ను కోరారు.

## కోటి లింగాల కోటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల



**ప్రజాపక్షం/వెల్గటూర్ :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటి లింగాల ప్రసిద్ది పుణ్యక్షేత్రం శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి దేవస్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయ అర్చకులు శేష వస్త్రంతో సన్మానించి, తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట ఎంపిపి కూనమల్ల లక్ష్మి లింగన్న, మాజీ ఏఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్ వర్మ, రామిల్ల సునీల్, కుమ్మరి వెంకటేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చల్లూరి రాంచందర్ గౌడ్, నాయకులు భాస్కర్, నక్క రవితేజ తదితరులు ఉన్నారు.

## నేడు గ్రామపంచాయతీ గదుల వేలం

**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :** మండలంలోని ఎలకపల్లి గ్రామపంచాయతీ వారసంతలో గల ఆరు గదులను రెండు సంవత్సరాలకు గాను గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి (ఎంపిఓ) గంగాసింగ్ ఆధ్వర్యంలో నేడు వేలం వెయ్యనున్నట్లు పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ముందుగా ఐదు వేల రూపాయలు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనవలసి ఉంటుందని, వేలంలో నెగ్గిన వారికి గదులు కేటాయించడం జరుగుతుందని, నెగ్గని వారికి తిరిగి ఐదు వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. గదుల వేలం పాటని ఉదయం 10 గంటలకు వేలం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## వెలగని వీధి దీపాలు.. అంధకారంలో కాలనీలు

**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :** మండలంలోని చేడ్వాయి గ్రామ పంచాయతీలో నిర్వహణ లోపంతో వీధి దీపాలు వెలుగక గ్రామంలోని గంగపుత్ర (బెస్తవాడ) కాలనీలో అంధకారం నెలకొంటోంది. గత రెండూ మూడు నెలలుగా దాదాపు ఇదే పరిస్థితి నెలకొని ఉందని కాలనీ వాసులు అంటున్నారు. అధికారులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని, సర్పంచ్, ఉప సర్పంచ్ పదవుల కాలం ముగియడం తో గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీధి దీపాలు వెలగకపోవడంతో కాలనీ అంత చీకటి మయంగా మారుతుందని, చీకటి సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నామని వాపోతున్నారు. ఇప్పటికైన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు స్పందించి గ్రామంలోని వీధుల గుండా వీధి దీపాలు వెలిగేలా చూడాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# వార్డెన్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : హాస్టల్ సంక్షేమ అధికారి, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో హాస్టల్ సంక్షేమ అధికారి, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఖాళీగా ఉన్న హాస్టల్ సంక్షేమ అధికారులు,డివిజనల్ అకౌంట్స్ అధికారి పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సి.బి.ఆర్.టి (కంప్యూటర్ బేసిడ్ రిక్రూట్మెంట్ టెస్ట్) విధానం ద్వారా జూన్ 24 నుంచి జూన్ 29 వరకు హాస్టల్ సంక్షేమ అధికారులు, జూన్ 30 నుండి జూలై 4 వరకు డివిజనల్ అకౌంట్స్ అధికారి పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ జారీ చేసిన సూచనలు పాటిస్తూ పరీక్షలకు హాజరుకావాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిసిపి అడ్మిన్ సి. రాజు, సిఐ క్రిష్ణ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మేరాజ్ మహ్మూద్,కలెక్టరేట్ సి సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన సిఐ...



ప్రజాపక్షం/సారంగాపూర్ : తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు గ్రామమైన సిరిపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ను శుక్రవారం నిర్మల్ రూరల్ సీఐ శ్రీనివాస్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇప్పటివరకు తనిఖీ చేసిన వాహనాల వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అలాగే రిజిస్టర్లు పరిశీలించారు.అనంతరం ఎస్ ఐ శ్రీకాంత్ తో కలిసి వాహనాల తనిఖీల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు...



ప్రజాపక్షం/లోకేశ్వరం : మండలంలోని మన్మధ్ గ్రామంలోని చిన్నా,పెద్ద అందరూ కలిసి వర్షాలు బాగా కురవాలని భక్తిశ్రద్ధలతో భజనలు చేసుకుంటూ రాజురా, గద్పుందా, మీదుగా గోదావరి నది వరకు పాదయాత్రగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గోదావరి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని,సకాలంలో వర్షాలు పడి పాడిపంటలు బాగా పండాలని ఆ భగవంతుని వేడుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

# జిపి ట్రాక్టర్ బ్యాటరీ మాయం

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ సంబంధించిన ట్రాక్టర్ బ్యాటరీని గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళలో ఎత్తుకెళ్లారని ఓడేడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న ముత్తారం పోలీస్ స్టేషన్ శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇదే విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్నను వివరణ కోరగా ఓడేడు గ్రామపంచాయతీ సంబంధించిన ట్రాక్టర్ బ్యాటరీని గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళలో దొంగలించడం జరిగిందని పై అధికారుల సూచన మేరకే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని కార్యదర్శి తెలిపారు. కార్యదర్శి స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముత్తారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారని అన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి...



ప్రజాపక్షం/మంథని : పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటి పరిధిలోని పోచమ్మవాడకు చెందిన బుద్దార్తి వర్షిత్ అనే యువకుడు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు, వర్షిత్ తన ఇంటి సమీపంలో నూతనంగా నిర్మించిన గదిలో విద్యుత్ మీటర్ అమర్చే క్రమంలో ప్రమాదవశాత్తు సర్వీస్ వైర్ చేతికి తగిలి మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడి తండ్రి నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కారుణ్య నియామకాల ఉత్తర్వులు అందజేత



ప్రజాపక్షం/ రామగిరి : రామగుండం3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేటెడ్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 23 కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను శుక్రవారం జి.ఎం కార్యాలయమందు నిర్వహించిన కార్యక్రమంలో ఆర్జీ3 జీ.ఎం ఎన్.సుధాకర రావు ఏ.పి.ఏ జీ.ఎం కే.వెంకటేశ్వర్లు లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై ఉద్యోగానికి గైర్హాజరు కావద్దని, పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి ముున్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబం తో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రరెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్.వెంకట రమణ, ఎస్.వో.టు.జి.ఎం. బి.సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డి.వై.పి.ఎం లు గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు



ప్రజాపక్షం/రామగిరి : కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని ఇందుకు నిదర్శనమే కాళేశ్వరం ఎస్ఇని ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు.శుక్రవారం రామగిరి మండలం సెంటినరి కాలనీ టౌన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కాళేశ్వరం ఎస్ఇ చేసిన నిర్వాకాన్ని ప్రభుత్వానికి మంత్రి శ్రీధర్ బాబుకు జడ్పీ చైర్మన్ పుట్ట మధు అంటగట్టడం ఏమిటని చర్య అని ఇలాంటి అవాస్తవమైన ఆరోపణలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం పాటుపడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మంత్రిపై ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు మానుకోవాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో కమాన్పూర్ ఉమ్మడి మండల మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, మంథని నియోజక వర్గం అసెంబ్లీ యూత్ ఉపాధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్, పివి గౌడ్, రాజాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లెల కొమురయ్య, రామగిరి మండల ఆర్గనైజ్ సెక్రెటరీ మర్కొండ సంతోష్, తాటి సతీష్ సిద్ధం మురళి, పాల్గొన్నారు.

# నీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు...



మున్సిపల్ చైర్ పర్సన్ రమాసురేష్‌రెడ్డి

ప్రజాపక్షం/మంథని : మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డు ప్రజలకు నీటి సమస్య ఉత్పన్నం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో గత కొద్దిరోజులుగా నీటి సమస్య నెలకొన్న విషయం మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి రాగా వెంటనే స్పందించిన ఆమె బోరు బావికి మరమ్మత్తులు చేయించి మోటారు బిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలపై వెనువెంటనే స్పందించి పరిష్కార మార్గం చూపించడం జరుగుతుందని ఆమె తెలిపారు. కాగా తమ సమస్యను తెలుసుకుని వెంటనే పరిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమాసురేష్‌రెడ్డికి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగారపు కిష్టయ్య, గోటికారి కిషన్‌జీతో పాటు వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడికి ఘన నివాళి..



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అను క్షణం పరితపించిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు.ఆయన వర్ధంతి సందర్భంగా శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నిర్మల్ టౌన్‌లో...

తెలంగాణా రాష్ట్ర జాతిపిత ఆచార్య డా.జయశంకర్ అని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘము గౌరవ అధ్యక్షులు డా ఉప్పు కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలోని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు యవేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.

భైంసాలో....

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగిద్దామని పలువురు వక్తలు అన్నారు. పట్టణంలోని జయశంకర్ కాలనీలో గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# నీట్ పరీక్ష లీకేజీకి బాధ్యులైన వారిపై విచారణ చేపట్టాలి



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నీట్ పరీక్ష లీకేజీకి బాధ్యులైన వారిపై సుప్రీం కోర్ట్ జడ్జి చే విచారణ చేయించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు.కేంద్ర ప్రభుత్వానికి ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే లీకేజీ జరిగిందని.ఒకే పరీక్షా కేంద్రంలో 8 మందికి టాప్ ర్యాంకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు.విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుతుందని మండిపడ్డారు.వెంటనే పరీక్షను రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.అనంతరం ఆర్డీఓ రత్న కల్యాణి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్,ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి,ఎర్రవోతు రాజేందర్,టీపీసీసీ సభ్యులు సాద సుదర్శన్ పట్టణ అధ్యక్షుడు నాందేడపు చిన్నూ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ లకే జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల బాధ్యతలు అప్పగించాలి..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ జిల్లా ఏజెన్సీలకే జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల బాధ్యతలు అప్పగించాలని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బనవత్ గోవింద్ నాయక్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం నాడు ఆయన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇతర జిల్లా వాళ్లకు జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల బాధ్యతలు అప్పగిస్తే నిర్మల్ జిల్లా ఏజెన్సీ లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.మరోవైపు ఇతర జిల్లా వాళ్లకు ఏజెన్సీలు కట్టబెడితే ఇ.పి.ఎఫ్ డబ్బుల్లో కూడా గందరగోళం చేస్తున్నారు.అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిషన్ సెల్ ఉపాధ్యక్షుడు సూర్యకాంత్ కాంబ్లీ,పట్టణ కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు అంబజి పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబు, శీను బాబులపై ఆరోపణలు చేయడం అర్ధరాహితం




ప్రజాపక్షం/ముత్తారం : మంత్రి శ్రీధర్ బాబు,శీను బాబులపై పుట్ట మధు అర్ధరాహితం ఆరోపణలు చేయడం సరి కాదని మంథని లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అర్ధరహిత మాటలు పుట్ట మధు మాట్లాడుతున్నారని మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ లు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మండల మైనార్టీ అధ్యక్షుడు వాజిద్ పాషా, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు,మండల యూత్ అధ్యక్షుడు బియ్యని శివకుమార్,బీసీ సెల్ అధ్యక్షుడు అల్లం కుమార్, సీనియర్ నాయకులు తాటిపాముల శంకర్,గుడి కొండల్ రెడ్డి,మారం నారాయణ రెడ్డి,వెల్మరెడ్డి శ్రీనివాస్,డాక్టర్ చారి, కుక్కల చంద్రమౌళి, బాలసాని రాజ్ కుమార్, తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరింత కష్టపడి పనిచేయండి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** బ్యాంకు లింకేజీలో రాష్ట్రంలోనే జిల్లాకు ప్రథమ స్థానం రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. అవార్డు అందుకున్న సంధర్బంగా జిల్లాలో మరింత కష్టపడి పనిచేయాలని డిఆర్డీఏ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో డిఆర్డీఏ అధికారులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డీఓ శ్రీధర్, అదనపు డీఆర్డీవో సునీత, డిపిఎం బ్యాంకింగ్ వెంకటరమణ, తదితరులున్నారు.

## పోచమ్మ బోనాలు

**ప్రజాపక్షం/చిగురుమామిడిః** చల్లంగా చూడో పోచమ్మ తల్లి అంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లి గ్రామంలో యాదవ సంఘం అధ్యక్షుడు చందబోయిన సంపత్ యాదవ్ ఆద్వర్యంలో శుక్రవారం పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాలతో వచ్చి నైవేద్యం సమర్పించారు. అధ్యక్షుడు చందబోయిన సంపత్ యాదవ్, ఉపాధ్యక్షుడు చందబోయిన ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి నక్క ఓదెల యాదవ్, సహాయ కార్యదర్శి నక్క రాజేందర్, కార్యవర్గ సభ్యులు చందబోయిన పరుశరాములు, చందబోయిన శ్రీనివాస్, చంద బోయినరాజు, చందబోయిన బాలయ్య, చందబోయిన వెంకయ్య, కనకయ్య, చందబోయిన మల్లయ్య, నక్క మల్లయ్య, నక్క ఓదెలు, నాగరాజు, హరీష్, రేవంత్, అనిల్, పరుశరాములు తదితరులున్నారు.

## జయశంకర్‌కు నివాళి

**ప్రజాపక్షం/కరీంనగర్ః** ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సంధర్బంగా టిఎన్జీవోల జిల్లా శాఖ ఆద్వర్యంలో ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కేంద్ర సంఘ ఉపాధ్యక్షులు నాగుల నరసింహస్వామి, కార్యదర్శి గూడ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు గంగారపు రమేష్ హస్గర్, పట్టణ అధ్యక్షుడు రాజేష్ భరద్వాజ్, సుమంత్ రావు, సర్దార్ మంజీత్‌సింగ్,నాలుగోతరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోట రామస్వామి, నరసింహా రెడ్డి, పవన్ శంకర్ తదితరులున్నారు.

## ఐవివై అంతర్జాతీయ పాఠశాలలో యోగా



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ః** నగరంలోని సీతారాంపూర్ కాలనీలో ఐవివై అంతర్జాతీయ పాఠశాలలో అంతర్జాతీయ యోగా వేడుకలు ఘనంగా జరిగాయి. ఐవివై పాఠశాల కరెస్పాండెంట్ పసుల జయజ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చైర్మన్ పుసల మహేష్ మాట్లాడుతూ యోగా శరీరం, మనసుని ఒకటిగా చేసి ఆలోచనలను చర్యలను నియంత్రిస్తుందన్నారు. ముఖ్య అతిధిగా ప్రముఖ యోగా శిక్షకురాలు శివ మాధవి హాజరై విధ్యార్థులలో జ్ఞానాన్ని పెంచి వారి సంపూర్ణ వికాసానికి యోగా అవసరమని , విధ్యార్థులలో ఐక్యతా భావాన్ని పెంపొందిస్తుందన్నారు. విధ్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులను,అనుమానితలను కట్టడి చేస్తాం

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా అసాంఘిక శక్తులను,అనుమానిత వ్యక్తులను కట్టడి చేసి ప్రజల్లో భద్రత భావం కల్పించడ కోసం నాకబంధీ లాంటి కార్యక్రమాలు తరచు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా శుక్రవారం రోజున సాయంత్రం 06 గంటల నుండి 08 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోకి వచ్చే అన్ని దారులులలో, మండల కేంద్రాల్లో పోలీస్ అధికారులు,సిబ్బందిటీంలుగా ఏర్పడి ఏకకాలంలో ముమ్మర తనిఖీలు చేసి అనుమానాస్పదంగా కనపడిన వ్యక్తుల యెక్క వివరాలు, వాహనాలు వాటి యెక్క డాక్యుమెంట్స్ తనిఖీ చేసి , డాక్యుమెంట్స్ లేని ,నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలను సీజ్ చేయడంతో పాటు మైనర్ డ్రైవింగ్ చేసే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ పి తెలిపారు. నాకబందిలో భాగంగా జిల్లా ఎస్ పి అఖిల్ మహాజన్ ఐపీఎస్ అంబేద్కర్ చౌక్, రగుడు చౌరస్తా వేములవాడ తిప్పపూర్ బస్టాండ్ వద్ద వాహనాల తనిఖీలో పాల్గొన్నారు.ఎస్ పి మాట్లాడారు. అసాంఘిక శక్తులను ,అనుమానిత వ్యక్తులను కట్టడి చేసేందుకు,నేరా నివారణకే జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఇలాంటి ముందస్తు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని కల్పించడమే జిల్లా పోలీసులు లక్ష్యమని తెలిపారు. జిల్లాలో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసులకు లేదా డయల్100కు సమాచారం అందించినచో చర్యలు చేపడతాం అన్నారు. తరచు ఇలాంటి తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గించి ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపినారు. నిబందనలకు విరుద్దంగా ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసిన, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపిన,హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన, మైనర్ డ్రైవింగ్ చేసిన, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ తనిఖీల్లో పట్టుబడితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. దొంగ వాహనాలను గుర్తించడానికి , ప్రమాదాల నివారణకు,నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి చైన్ స్నాచింగ్, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని అరికట్టడానికి ఈ యెక్క తనిఖీలు నిరంతర నిర్వహించడం జరుగుతుందని ప్రజలు పోలీస్ వారికీ సహకరించలని కోరారు. డీఎస్పి చంద్రశేఖర్ రెడ్డి, సిఐ సదన్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## నీట్ పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** నీట్ లో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టి సుప్రీంకోర్టు జడ్జి తో విచారణ జరిపి, తిరిగి పరీక్ష నిర్వహించి దళిత విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎన్ టి ఎ ను రద్దు చేయాలని డిమాండ్లతో జిల్లా కేంద్రంలో 600 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్, ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు వేల్పుల సాయిప్రసాద్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్ లు మాట్లాడుతూ దేశంలో నీట్ పరీక్ష గందరగోళం పై కేంద్రం గ్రేస్ మార్కులును పోందిన వారి మార్కులు మాత్రమే రద్దు చేసి జూన్ 23న రీ ఎగ్జామ్ నిర్వహించి, జూన్ 30న ఫలితాలు ఇస్తామని సుప్రీం కోర్టుకు కేంద్రం తెలుపడం కాదని, అసలు పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలని, నీట్ పరీక్ష లీకేజీపై కేంద్రం స్పందించకుండా, ఎవరైతే గ్రేస్ మార్కులు పోందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి, వారికి మళ్ళీ రీ ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కదారి పట్టించడమే అని వారు అన్నారు. దీని వల్ల నీట్ ర్యాంకులు తారుమారు అయ్యి గందరగోళం ఎర్పడుతుందని తెలిపారు. నీట్ పరీక్షపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయకుండా, ఎన్‌టిఎ ఏక పక్షంగా వ్యవరిస్తుందని అన్నారు. పరీక్ష కంటే ముందు రోజు బీహార్ రాష్ట్రం పాట్నాలో 13మందిని పేపర్ లీకేజీ విషయంలో అరెస్టు చేశారని, హర్యానాలో కూడా ఒకే సీరియల్ నెంబర్ కల్గిన ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయని, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రలలో కూడా ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకొచ్చాయని వాటిపై విచారణ జరపకుండా కేవలం గ్రేస్ మార్కులు మాత్రమే రద్దు చేసి రీ ఎగ్జామ్ పెట్టడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కన పెట్టి విస్మరించడం అవుతుందని తెలిపారు. కేంద్రం, బీజెపి పాలిత రాష్ట్రలలో మాత్రమే నీట్ ర్యాంకులు, పేపర్ లీకేజీ ఆరోపణలు ఉన్నాయని, వాటిపై తక్షణమే విచారణ జరిపించాలని, సుప్రీంకోర్టు నేతృత్వంలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** రోగులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సీలోని మందులు అందజేసే గది, పరీక్షలు చేసే ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్ ను పరిశీలించి, రోజూ ఎందరు రోగులు వస్తున్నారని, సీజనల్ వ్యాధుల కేసులపై ఆరా తీశారు. అనంతరం దవాఖాన ఆవరణను పరిశీలించి,మెడికల్ ఆఫీసర్‌కు పలు సూచనలు చేశారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈడీడీ రిజిష్టర్ ను పరిశీలించారు. ఈ నెలలో ఇప్పటివరకు 24 మంది డెలివరీ అయ్యారని మెడికల్ ఆఫీసర్ కలెక్టర్ కు తెలిపారు. అవసరమైన మందులు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అన్ని రకాల రక్త పరీక్షలు చేస్తూ, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఇక్కడ మెడికల్ ఆఫీసర్ డా.వేణు మాధవ్, తహసీల్దార్ విజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**వైద్య కళాశాల సందర్శన**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రెండో బైపాస్ రహదారి సమీపంలో ఉన్న జిల్లా వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం సందర్శించారు. అనాటమీ, ఫిజియాలజీ, బయో కెమిస్ట్రీ ల్యాబ్ లు, లెక్చర్ హాల్‌లుపరిశీలించారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు, బోధిస్తున్న అధ్యాపకుల వివరాలను కళాశాల ప్రిన్సిపల్ల డా॥ చంద్రశేఖర్ ను అడిగి తెలుసుకున్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణపై దృష్టి

**ప్రజాపక్షం / కోనరావుపేట :** రోగులకు మెరుగైన సేవలు అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్‌సిలోని మందులు అందజేసే గది, పరీక్షలు చేసే ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డును పరిశీలించి, రోజు ఎందరు రోగులు వస్తున్నారని, సీజనల్ వ్యాధుల కేసులపై ఆరా తీశారు. అనంతరం దవాఖానా ఆవరణను పరిశీలించి, మెడికల్ ఆఫీసర్‌కు పలు సూచనలు చేశారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈడిడి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ నెలలో ఇప్పటివరకు 24 మంది డెలివరీ అయ్యారని మెడికల్ ఆఫీసర్ కలెక్టర్‌కు తెలిపారు. అవసరమైన మందులు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. వర్షాకాల నేఫథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

## యోగాతోనే సర్వవ్యాధుల నివారణ



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ప్రతి ఒక్కరూ దీన్ని జీవితంలో ఒక భాగం చేసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జ్యోతి నగర్‌లోని మున్సిపల్ గ్రౌండ్‌లో శుక్రవారం ఉదయం జరిగిన యోగా కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు ప్రతినిధులు, బిజెపి కార్యకర్తలతో కలిసి యోగాసనాలు వేశారు. అనంతరం బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ సర్వ వ్యాధుల నివారణకు యోగానే పరిష్కార మార్గం అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పండుగ వాతావరణంలో యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు బాస సత్యనారాయణ రావు, బండ రమణారెడ్డి, అజయ్ తదితరులున్నారు.

## మౌలిక వసతుల కల్పన



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** తిమ్మాపూర్ మండలం సుభాష్‌నగర్‌లో ఏర్పాటు చేసిన అంగారిక టౌన్‌షిప్‌లో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులు సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. అంగారిక టౌన్‌షిప్ స్థితిగతులపై శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సుడా, మున్సిపల్, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అంగారిక టౌన్‌షిప్‌లో వేలం వేసిన ప్లాంట్లకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, డిఆర్‌వో పవన్‌కుమార్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, తిమ్మాపూర్ తహసీల్దార్ కనకయ్య తదితరులున్నారు.

## మానసిక ప్రశాంతతకు యోగా

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ప్రతీ ఒక్కరిలోనూ మానసిక ప్రశాంతత పెంచేందుకు యోగా దోహదపడుతుందని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అన్నారు. జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా చైర్మన్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రతిఒక్కరూ ఒత్తిళ్ళకు గురవుతున్నారని, అటువంటి ఒత్తిళ్ల నుంచి బయటకు వచ్చేందుకు యోగా దోహదప డుతుందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థుల చేత యోగాసనాలు వేయించారు.ఉపాధ్యాయులు,పిఈటిలు,విద్యార్థులు పాల్గొన్నారు.